
# రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి

## అన్ని విధాలా అండగా ఉంటా: మాజీ మంత్రి


హరీశ్‌రావుతో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి

నిజాంపేట, ఏప్రిల్ 26: మండలంలోని కల్వకుంట పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసు పెట్టిన విషయం విధితమే. ఈ మేరకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును శనివారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కంతారెడ్డి తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అందె కొండల్‌రెడ్డి కలిశారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు.

## చిరుత సంచారం కలకలం

తూప్రాన్, ఏప్రిల్ 26: మండలంలోని దాతర్‌పల్లి, ఇస్లాంపూర్, కోనాయపల్లి తదితర ప్రాంతాలతో పాటు సమీప ప్రాంతాల్లో చిరుత సంచారంపై కలకలం రేపుతున్నది. దీంతో అటవీ శాఖ అధికారులు చిరుత సంచరిస్తున్న సమీప ప్రాంతాల రైతులను అప్రమత్తం చేస్తున్నారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చిరంజీవి సిబ్బందితో సహా కోనాయపల్లి సమీపంలో చిరుత అడుగుల్ని గుర్తించారు. ఆయా గ్రామాల్లో చాటింపు సైతం వేయించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



చేగుంట, ఏప్రిల్ 26: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన చే గుంట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్కరాజిపేట బ్రిడ్జి సమీపం 44వ జాతీయ రహదారి టాయిలెట్స్ వద్ద జరిగింది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం టాయిలెట్స్ సమీపంలో గుర్తు తెలియని మగ మనిషి మృతదేహం సుమారు 30 నుంచి 40 ఏండ్ల మధ్య వయస్సు ఉంటుందని, ముఖం కుళ్లిపోయి ఉబ్బిందని, మృతుడి ఒంటిపై గోధుమ రంగు ఫుల్‌షర్టు, నలుపు రంగు పాయింటు, చామన చాయ రంగు ఉన్నట్లు తెలిపారు. వివరాలు తెలిస్తే చేగుంట పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. శనివారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

## పట్టణ అభివృద్ధి పనులపై ప్రజాభిప్రాయ సేకరణ


ప్రజాభిప్రాయ సేకరణకు హాజరైన పట్టణ వ్యాపారులు

రామాయంపేట, ఏప్రిల్ 26: పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులతో వ్యాపారస్తులు, ఇండ్లు కోల్పోతున్న బాధితులు సహకరించాలని వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో అన్ని పార్టీల నాయకులు ప్రజాభిప్రాయ సేకరణకు హాజరయ్యారు. మెదక్ రోడ్డు నుంచి ఇందిరమ్మ విగ్రహం వరకు రూ.2కోట్లు నిధులు మంజూరైనట్లు నాయకులు సభ దృష్టికి తీసుకొచ్చారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులకు వ్యాపారస్తులు, రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో పోచమ్మల అశ్విని, దేమె యాదగిరి, సుందర్‌సింగ్ తదితరులున్నారు.

## డిగ్రీ కళాశాలలో మరుగుదొడ్లు ప్రారంభం



మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 26: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల కోసం ఎన్వీ లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.12 లక్షలతో నిర్మించిన మరుగుదొడ్ల సముదాయాన్ని శనివారం డైరెక్టర్ మెహన్, టెక్ సిస్టమ్ గ్లోబల్ సర్వీసెస్ ప్రతినిధులతో కలిసి ప్రిన్సిపాల్ హుస్సేన్ ప్రారంభించారు. ప్రారంభోత్సవంలో టెక్ సిస్టమ్ గ్లోబల్ సర్వీసెస్ ప్రతినిధులు నందకుమార్, మోహన్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నిజాంపేట, ఏప్రిల్ 26: నిజాంపేటకు చెందిన షాహీన్‌కు రూ.11 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ శనివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, నజీరొద్దీన్, వెంకటేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

### కౌడిపల్లిలో..



కౌడిపల్లి, ఏప్రిల్ 26: మండలంలోని వెల్మకన్న గ్రామానికి చెందిన చాకలి సందీప్‌కు మంజూరైన రూ.54 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా లబ్ధిదారుడికి శనివారం అందజేశారు. మంజూరు చేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మే 2న మహాధర్నాను జయప్రదం చేయాలి


ప్లకార్డులను ప్రదర్శిస్తున్న కవిత తదితరులు

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 26: జిల్లాలోని ప్రతి దివ్యాంగునికి అంత్యోదయ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, యూడీఐడీ కార్డు ఇవ్వాలని జాతీయ దివ్యాంగుల హక్కుల వేదిక జిల్లా మహిళా విభాగం కన్వీనర్ కవిత డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో కేవల్ కిషన్ భవన్‌లో మే 2న కలెక్టరేట్ ఎదుట 24 గంటల మహాధర్నాకు సంబంధించిన ఫ్లకార్టులను ప్రదర్శించారు. ఆమె మాట్లాడుతూ 2010 నుంచి పింఛన్ పొందుతున్న దివ్యాంగుకులకు యూడీఐడీ కార్డులు అందజేడంతో పాటు స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేస్తున్న ప్రతి ఒక్కరికీ రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. శ్రమశక్తి సంఘటనలను ఏర్పాటు చేసి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలన్నారు. ప్రభుత్వా శాఖల్లోని దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రత్యేక నోటిఫికేషన్‌తో భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో యాదగిరి, రాణి, అమూల్య పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FOR SALE

★ Generator Set for Sale: Generator 15 HP Kohler Made, Good Condition for Sale at Kamkole, ZHBD. 9291349717, 9441354766.

NT-336483

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



మనోహరాబాద్: సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్

- **మెదక్ జడ్పీ మాజీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్**

మనోహరాబాద్, ఏప్రిల్ 26: ఎల్కతుర్తిలో కేసీఆర్ అధ్యక్షతన నేడు జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మెదక్ జడ్పీ మాజీ చైర్ పర్సన్ ర్యాకల హేమలతాశేఖర్‌గౌడ్ అన్నారు. శనివారం పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఎల్కతుర్తి సభకు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ప్రజలు ఉత్సాహం చూపుతున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో రజతోత్సవ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రతన్‌లాల్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సలీముద్దీన్, నాయకులు వెంకట్‌గౌడ్, మున్వర్, రవికుమార్, శైలేందర్, కుమార్, నర్సింలు పాల్గొన్నారు. ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పురం రవి ముదిరాజ్, పాట్లోళ్ల వెంకటేశ్‌గౌడ్ పిలుపునిచ్చారు. మనోహరాబాద్, కాళ్లకల్, దండుపల్లి తదితర గ్రామాల్లో వాల్‌పోస్టర్లు అంటించారు.


మనోహరాబాద్‌లో వాల్‌పోస్టర్లు అతికిస్తున్న నాయకులు

### సభకు పెద్ద ఎత్తున తరలి రావాలి

**-బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జి తిరుపతిరెడ్డి**



మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 26: ఎల్కతుర్తిలో నేడు జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గ ఇంచార్జి కంతారెడ్డి తిరుపతి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారని, ఇప్పుడు రాష్ట్రానికి మళ్లీ బీఆర్ఎస్ అవసరమని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో గొప్పగొప్ప హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. రైతు బీమా, రైతుబంధు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ పెంపును నిలిపి వేసి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందన్నారు. మెదక్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున సభకు తీసుకెళ్లి బీఆర్ఎస్ బలం ఏమిటో చూపిస్తామన్నారు.

### వేలాదిగా తరలిరావాలి


: నిజాంపేటలో వాల్‌పోస్టర్లను అతికిస్తున్న నాయకులు

నిజాంపేట, ఏప్రిల్ 26: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు కార్యకర్తలు, రైతులు, నాయకులు వేలాదిగా తరలిరావాలని పార్టీ నిజాంపేట అధ్యక్షుడు నాగరాజు, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి పిలుపునిచ్చారు. శనివారం నిజాంపేటలోని ప్రధాన చౌరస్తాల వద్ద బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను అతికించారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాములు, నాయకులు తిరుమల్, రంజిత్‌గౌడ్, ఫాజిల్ ఉన్నారు.

### బీఆర్ఎస్ జెండా దిమ్మె ఏర్పాటు


జెండా దిమ్మెను ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకుని నర్సాపూర్ మున్సిపల్ ఒకటో వార్డులో పార్టీ జెండా దిమ్మెను శనివారం ఏర్పాటు చేశారు. ఆదివారం బీఆర్ఎస్ జెండాను ఎగరవేసి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు హాజరవుతామని వెల్లడించారు.

### ఎల్కతుర్తి సభను విజయవంతం చేయాలి


నరేందర్‌రెడ్డి

రామాయంపేట రూరల్, ఏప్రిల్ 26: చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లి విజయవంతం చేస్తామని బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి చిట్టిమల్లి నరేందర్‌రెడ్డి అన్నారు. కేసీఆర్ సభలకు లక్షల మంది వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.

### రజతోత్సవ సభకు స్వచ్ఛందంగా ప్రజలు


వెల్దుర్తిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, నాయకులు

వెల్దుర్తి, ఏప్రిల్ 26. బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్లు పూర్తి చేసుకుంటున్న వేళ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి అన్నారు. సభ విజయవంతం కోసం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా ఉన్నారన్నారు.

### దండుగా సభకు కదిలి రావాలి

అల్లాదుర్గం, ఏప్రిల్ 26: ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు గులాబీ శ్రేణులు దండుగా కదలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లెగడ్డ నర్సింహులు పిలుపునిచ్చారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రావాలంటే కేసీఆర్ రావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని గుర్తు చేశారు. మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

### భారీ ఎత్తున తరలివెళ్తాం

శివ్వంపేట, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించే రజతోత్సవ సభకు మండలం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లనున్నామని పార్టీ మండలాధ్యక్షుడు రమణాగౌడ్ అన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో తరలివెళ్తామన్నారు.

### ఉద్యమ స్ఫూర్తితో ఎల్కతుర్తికి కదంతొక్కాలి

కౌడిపల్లి, ఏప్రిల్26: ఎల్కతుర్తిలో నేడు జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి కార్యకర్త ఉద్యమ స్ఫూర్తితో తరలి వెళ్లాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సార రామగౌడ్ అన్నారు. ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ చేసి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





